మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# 'విశ్వావసు'.. విజయాలివ్వాలి

- ఉగాది శుభాలను అష్ట ఐశ్వర్యాలను ప్రసాదించాలి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉగాది సంబురాలు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం




పంచాంగ వినిపిస్తున్న పంచాంగ శ్రవణ కర్త శ్రావణ్ కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో మార్చి 30, ప్రభాతవార్త :** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది మనందరికి శుభాలను అష్ట ఐశ్వర్యాలను ప్రసాదించాలని, విజయాలను ఇవ్వాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని శిల్పారామంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పంచాంగ శ్రవణము కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాంగ శ్రవణ కర్త శ్రావణ్ కుమార్ పంచాంగ శ్రవణము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ప్రజలంతా శ్రీ విశ్వావసు నామ సంవత్సరం లో సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరికి వారి ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్‌లో ఏ వేడుకలు అయినా, ఏ పండుగలు అయినా, పర్వదినాలు అయినా భక్తి శ్రద్ధలతో సోదరభా వంతో కలిసి మెలిసి ఘనంగా నిర్వహించుకోవాలని, శ్రీ విశ్వావసు నామ ఉగాది అందరికీ విజయాలను, కీర్తిని అందించాలని, అలాగే పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు వ్రాసిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలని ఆయన ఆకాంక్షించారు. పంచాంగ శ్రవణము కార్యక్రమాన్ని పంచాంగ కర్త శ్రావణ్ కుమార్ అద్భుతంగా నిర్వహించారని ఆయన అభినందించారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందించిన 12 మంది ప్రముఖులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉగాది పచ్చడిని అతిథులతో కలిసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




పంచాంగ శ్రవణంలో పాల్గొన్న దృశ్యం

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**రాంపురం గ్రామంలో రోడ్డు భూమి పూజ చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి**

**పెబ్బేరు, మార్చి 30 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం రాంపురం గ్రామంలో ఆదివారం 5 లక్షల రూపాయల నిధులతో రాంపురం గ్రామం నుంచి పాత గ్రామానికి రోడ్డు కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ఈ రాష్ట్ర అభివృద్ధిని ప్రభుత్వం తగు అనుకూలంగా చర్యలు తీసుకుంటుంది. రానున్న రోజుల్లో గ్రామాల అభివృద్ధి మరి ఎంతో వేగంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, మాజీ జెడ్పిటిసి బాలకృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు మాజి ఎంపిటిసి సభ్యులు మన్యం, ఈశ్వర్ రెడ్డి జనంపల్లి మహేశ్వర్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, తోమలపల్లి కృపాకర్ రెడ్డి, జనంపేట మహేశ్వర్ రెడ్డి, రాంపురం భగవంతు ,రామ్మోహన్ రెడ్డి, జక్కుల సూరి ,తిప్పయపల్లి ఎల్లస్వామి నాయుడు, బొట్టు శ్రీను ,గుమ్మడం హరి కుమార్ రెడ్డి ,కొత్తూరు శ్రీనివాసరెడ్డి ,రామకృష్ణ ,రామరాజు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుకు భూమి పూజ చేస్తున్న జిల్లెల చిన్నారెడ్డి

## శ్రీ జోగులాంబ అమ్మవారికి బంగారు కిరీటం బహూకరణ

**బంగారు కిరీటం బరువు 1 కేజీ 587 గ్రాములు, వాటి విలువ రూ.1,60,10,501**

**అలంపూర్, మార్చి 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ఏకైక శక్తిపీఠం కలిగిన ప్రముఖ ఐదవ శక్తిపీఠం అలంపురం శ్రీ జోగులాంబ అమ్మవారికి బెంగళూరుకు చెందిన తమ్మినేని శ్రీనివాసులు వారి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఉద్యోగుల బృందం భారీ బంగారు కిరీటాన్ని బహుకరించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ మేరకు వారు ఆదివారం జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకుని అట్టి బంగారు కిరీటాన్ని ఆలయ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి ,ఈవో పురేందర్ కుమార్, ధర్మకర్తల సమక్షంలో జోగులాంబ అమ్మవారికి బహుకరించారు. బంగారు కిరీటం బరువు సుమారు 1 కేజీ 587 గ్రాములు ఉంటుందని ఈ బంగారు కిరీటం విలువ రూ.1,60,10,501 ఉందని వారు తెలిపారు. అనంతరం వారిని ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు విశ్వనాధ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, గోపాల్ ,వెంకటేశ్వర్లు, పులేందర్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



ఆలయ సిబ్బందికి కిరీటం అందజేస్తున్న దృశ్యం

## రంజాన్ బందోబస్తు ఏర్పాట్లు పూర్తి

- పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ఎస్పీ జానకీ

**మహబూబ్‌నగర్‌బ్యూరో,మార్చి30, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఎస్పీ డి.జానకి తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆమె జిల్లా పోలీసు అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతలను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా పోలీసులు 24గంటలపాటు విధుల్లో ఉంటారని తెలిపారు. ముఖ్యంగా, రంజాన్ ప్రత్యేక నమాజులు నిర్వహించే ఈద్గాల వద్ద అదనపు బలగాలను మోహరించామని చెప్పారు. ట్రాఫిక్ కట్టడి, హంగామా లేని పండుగను జరుపుకునేందుకు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. సీసీటీవీ కెమెరాలతో పర్యవేక్షణ, క్యూఆర్‌టీ (క్విక్ రియాక్షన్ టీమ్స్), మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని ప్రజలను కోరారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ పండుగ సందర్భంగా ప్రజలు సహకరించాలని కోరారు. సామాజిక సమగ్రతను కాపాడేందుకు పోలీసులకు తోడ్పాటును అందించాలని ఎస్పీ జానకి విజ్ఞప్తి చేశారు.



టెలీ కాన్ఫరెన్స్‌లో ఎస్పీ జానకీ

## క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి : ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్, మార్చి 30 ప్రభాతవార్త :** క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆదివారం ఫైనల్ మ్యాచ్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. గ్రామస్థాయి క్రీడలకు పరిమితం కాకుండా రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటాలన్నారు. క్రీడలు ఆడటం వల్ల మానసికంగా,శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగెందుకు ఉపయోగపడతాయన్నారు. చదువులో చురుగ్గా ఉంటారన్నారు. క్రీడల వలన రోగ నిరోధక శక్తి పెంచడంతోపాటు ఏకగ్రతను పెంపొందిస్తుంది అన్నారు. విజేతలైన జట్లకు జట్లకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యువకులు తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలు,పవిత్ర ఉపవాస దీక్షలకు ప్రతీక రమడాన్(రంజాన్)

- నెలరోజుల పాటు కఠిన ఉపవాసదీక్షలు
- దానధర్మాలు,సహరి,ఇఫ్తారి నమాజులు
- పవిత్ర ఖురాన్ మత గ్రంథం ఆవిర్భావ దినం నేడు

**భూత్పూర్,మార్చి30,ప్రభాతవార్త:**ఇస్లాం మతస్థులు, ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే పండుగలలో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్(రమడాన్) ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. మానవులలో జీవనవిధానాన్ని ఎలా నడుచుకోవాలో ముస్లింల ఆరాధ్యదైవం మొహ్మద్ ప్రవక్త రంజాన్ నెలలో ఎలా ఉండాలో చూయించారు. చంద్రుని నెలవంక దర్శనంతో పాటు ఆరంభమై మళ్లీ చంద్రుని దర్శనంతో ముగించే ఉపవాస దీక్షలు చేసే ఏకైక గొప్ప పండుగ రంజాన్. ముస్లింలు రంజాన్ నెల రోజుల పాటు ముస్లింలు ఎంతో పవిత్రంగా కఠోర దీక్షలు చేస్తారు. తెల్లవా రక ముందే సహరి పేరుతో నమోజుల ముగించుకుని భోంచేస్తారు. అనంతరం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి వేళలలో ఐదుసార్లు నమోజు చేసి మజీదులలో అల్లాహ వేడుకునే ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. రంజాన్‌పండుగ సందర్భంగా ఉపవాసదీక్షలు చిన్నా, పెద్దా తేడా లేకుండా ఇస్లాం సిద్దాంతాల్ని నమ్మే ప్రతి ముస్లిం కఠోర ఉపవాస దీక్షలు చేస్తారు. ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే పవిత్ర గ్రంథం ఖురాన్ మొహ్మద్ ప్రవక్త అమల్లోకి తెచ్చిన పవిత్రదినంగా భావిస్తారు. ఉపవాసం చేసేవాకు ఆరోజు తెల్లవారక ముందే సహరి భోజనం చేయాల్సి ఉంటుంది. సహరి తర్వాత ముస్లింలు అజా నిర్వహిస్తారు. రంజాన్ నెలలో అనునిత్యం ఐదు సార్లు నమాజులు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో ముస్లింలు ఎంతో పవిత్రంగా నిర్వహిస్తారు. రోజుకు 14గంటల పాటు ఉపవాస దీక్షల రోజుల్లో ప్రతిరోజు ఉదయం 4.38గంటల లోపే సహరి పూర్తి చేసి, సాయంత్రం 6.35గంటలకు ఇఫ్తార్‌ను ముగించాల్సి ఉంటుంది. ఉదయం సహరిని భోజనంతో ముగించి, సాయంత్రం ఇఫ్తార్‌లో కర్జూరం పండుతోను, ఉప్పును నాలుకపై వేసుకుని ఉపవాస దీక్ష విరమిస్తారు. ఇలా రంజాన్ మాసమంతా ముస్లింలు కఠోర దీక్షతో ముప్పయ్ రోజులు ఉపవాసాలు చేస్తారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో భక్తిశ్రద్దలతో నిర్వహిస్తారు. రంజాన్ మాసంలో ప్రత్యేకించి నమాజులతో పాటు దానధర్మాలకు అత్యంత ప్రాముఖ్యత నిస్తారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం నెలవంక దర్శనం ఇచ్చిన తర్వాత మరుసటి రోజు రంజాన్ ఆఖరి ఉపవాసంగా భావించి రంజాన్ రోజున ఉదయమే ప్రత్యేక పండుగ నమాజుతో ఆరంభించి కొత్త దుస్తులు ధరించి ముఖ్యంగా ముస్లింలు శేర్వాని ధరించడం పరిపాటి. ఎంతటి నిరుపేద ముస్లిం అయినాసరే శర్వాని ధరించి ఊరు బయట ఉన్న ప్రత్యేక నమాజు కోసం ఏర్పాటు చేసిన ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు(నమాజులు)నిర్వహించి ఒకరినొకరిని పరస్పరం ఆలింగనం ద్వారా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెల్పుకుంటారు. ఈద్గాల వద్ద తమ బంధువర్గంతో పాటు మిత్రులు, తోటి ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం ద్వారా రంజాన్ ముబారక్, ఈద్ ముబారక్ తకాబుల్ ముబారక్‌లు శుభాకాంక్షలు తెల్పుతారు. రంజాన్ రోజున ఊద్గా వద్ద నమాజులు పూర్తి చేసుకున్న తర్వాత ముస్లింలు పరస్పరం ఆలింగినాల ద్వారా శుభాకాంక్షలతో తెల్పుకుంటూ గ్రామాలు, పట్టణాలలో భారీ ఊరేగింపు నిర్వహిస్తారు. తదుపరి తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సామూహిక విందు భోజనాలు చేస్తారు. ఉపవాస దీక్షలు చేసే రంజాన్ నెలలో ముస్లింలు హజ్ యాత్ర చేస్తుంటారు. ఈ నెలలో స్వర్గలోక ద్వారాలు తెరుచుకుంటాయని ముస్లిం పెద్దలు విశ్వసిస్తుంటారు. ఈ నెలలో సైతానులను మొహ్మద్ ప్రవక్త బంధింపబడి ఉంచుతాడని ముస్లింలు భావిస్తారు. రంజాన్ నెల ఉపవాస దీక్షలు చేసినవారు ముస్లింలు స్వర్గంలోని ఎనిమిది ద్వారాలలో ఒకటైన రయ్యాన్ ద్వారం ద్వారా నేరుగా స్వర్గంలోకి ప్రవేశిస్తారని ఇస్లాం మతపెద్దలు చెబుతుంటారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**



హామాలీ సంఘం సభ్యులతో ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చ 30,ప్రభాతవార్త:** అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి నిధులతో హమాలీ సంఘం సభ్యులు కోసం నిర్మించిన విశ్రాంతి షెడ్ ను ఆదివారం నాడు ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం మీ అందరికి శుభాలను, ఆనందాన్ని , ఆరోగ్యాన్ని అందించాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా అందరు కలిసి మెలిసి ఉండాలని ఆయన చెప్పారు. అంతకుముందు హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, నాయకులు మైత్రి యాదయ్య, నాగరాజు, గోనె శ్రీనివాస్, ముకుందం రమేష్, చంద్రమోళి, డీలర్ రఘు, తెలుగు గూడెం ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సిఐ అప్పయ్య మరియు హమాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 25 ఏజెన్సీలు.. 700మంది సిబ్బంది



- ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో నిరంతరంగా సహాయక చర్యలు
- పండుగ వేళ ఆగని రెస్క్యూ ఆపరేషన్
- ప్రత్యేక అధికారి శివశంకర్‌లో తేటి సమీక్ష

సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 30, ప్రభాతవార్త :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిరంతరంగా నిర్విరామంగా కొనసాగుతున్నాయి. కేంద్ర రాష్ట్రాలకు చెందిన వివిధ విభాగాలతో పాటు ప్రైవేటు సంస్థలన్నీ కలిపి 25 ఏజెన్సీలు సహాయక చర్యల్లో పాలుపంచుకుంటునట్లు అధికారులు చెబుతున్నారు. మొత్తం 700 మంది సిబ్బంది ఈ ఆపరేషన్ లో నిమగ్నమైనట్లు చెప్పారు. సొరంగంలో కూలిన రాళ్లు, టీబీఎం విడిభాగాలను వెల్డింగ్ చేసి బయటకు తీస్తూ.. ఎప్పటికప్పుడు అక్కడ పేరుకున్న మట్టి, రాళ్ల దిబ్బలు, పూడిక, ఊట నీటిని బయటకు తొలిగిస్తున్నారు.

**పండుగ వేళ కొనసాగిన సహాయక చర్యలు..**

ఆదివారం ఎస్ఎల్‌బిసి,టన్నెల్ ఆఫీసులో సహాయక బృందాల ఉన్నత అధికారులతో ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయక బృందాలకు తెలుగు సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ రోజు సహితం కుటుంబాలకు దూరంగా ఉంటూ సహాయక చర్యలలో పాల్గొంటున్న సహాయక సిబ్బందినీ ప్రత్యేకంగా అభినందించారు. టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని రక్షించడానికి ప్రభుత్వము, జిల్లా యంత్రాంగం ఏ ఒక్క అవకాశాన్ని వదిలిపెట్టకుండా వివిధ రకాల నిష్ణాతులైన సిబ్బందిని, సాంకేతికతను ఉపయోగించుకుంటున్నట్లు, మొదటి రోజు నుంచే టన్నెల్ లోపల రెస్క్యూ ఆపరేషన్ చేయగల ఆర్మీ సిబ్బంది, ఎన్.డిఆర్ఎఫ్, ఎస్‌డి.ఆర్.ఎఫ్, సింగరేణి, హైడ్రా, రైల్వే, జి.ఎస్.ఐ., ఎన్‌జి.ఆర్.ఐ., ర్యాట్ హోల్ మైనర్స్, ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్లు, కేరళ నుంచి ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్, రోబోటిక్ సహా అన్ని రకాల నిష్ణాతులను, సాంకేతికతను ఉపయోగించుకుంటూ టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని, ప్రతి రోజూ నిరంతరాయంగా కొనసాగుతున్న సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ, పలు సూచనలు, సలహాలు అందజేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నామని వివరించారు. నిర్విరామంగా డీ వాటరింగ్ ప్రక్రియలను చేపడుతూ, సహాయక పనులకు ఆటంకంగా వున్న సిల్ట్‌ను తొలగిస్తూ లోకో ట్రైన్ ద్వారా టన్నెల్ బయటికి తరలిస్తున్నారు. సొరంగంలోపల అత్యధికంగా ఉన్న మట్టిని తవ్వకాలు చేపడుతూ కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టిని బయటకు తరలిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, ఎన్‌డిఆర్ఎఫ్ అధికారి కిరణ్ కుమార్, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య దక్షిణ మధ్య రైల్వే అధికారి నేటి చంద్ర, హైడ్రా అధికారులు పాల్గొన్నారు.




సహాయకచర్యల్లో పాల్గొన్న అధికారులు

## ఘనంగా ఉగాది వేడుకలు

**మక్తల్, మార్చి 30 ప్రభాతవార్త:** విశ్వావసు నామ సంవత్సర ప్రారంభం సందర్భంగా ఆదివారం మక్తల్ నియోజకవర్గంలో ఉగాది పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ తెల్లవారుజాము నుంచే భక్తులతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అలాగే పట్టణంలోని నల్లజానమ్మ ఆలయం వద్ద బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ల బాలకృష్ణ రెడ్డి, మాజీ జడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు. ఉగాది సందర్భంగా పట్టణంలోని మల్లికార్జున స్వామి ఆలయం, ఉమా మహేశ్వర స్వామి ఆలయం, నగరేశ్వర స్వామి ఆలయం, వీరభద్రేశ్వర స్వామి ఆలయం, పసుపుల దత్తక్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా అన్ని ప్రముఖ ఆలయాల్లోనూ వేద పండితులచే నూతన సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు.



పడమటి ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

## ఘనంగా పదో తరగతి వీడ్కోలు కార్యక్రమం

**100 శాతం ఉత్తీర్ణత సాధించాలి ; ప్రధానోపాధ్యాయులు అనిల్ గౌడ్**



పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

**మక్తల్ టౌన్, మార్చి 30 ప్రభాత వార్త:** స్థానిక జడ్పీహెచ్ఎస్ మక్తల్, బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ గౌడ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థుల తమ అభిప్రాయాలు చెబుతూ, ఈ పాఠశాలలో ఉపాధ్యాయ బృందం మెరుగైన విద్యతో పాటు ఎన్‌సిసి, నేర్చుకోవడమే కాకుండా, స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందజేసిన డిజిటల్ మెటీరియల్ చాలా ఉపయోగపడ్డాయి, తప్పకుండా పుస్తకాలతో పాటు డిజిటల్ మెటీరియల్‌కు సంబంధించిన విషయాలన్నింటినీ అవగాహన చేసుకుని పరీక్షలు రాసి 100కు 100 మార్కులు సాధించడమే కాకుండా, భవిష్యత్తులో మా తల్లిదండ్రుల పేర్లు మాకు చదువు చెప్పిన గురువుల పేర్లు నిలబెడతామని, మా ఉత్తీర్ణత పట్ల శ్రద్ధ వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్‌గా లక్ష్మణ్ ఎన్నిక

**శ్రీరంగాపూర్, మార్చి 30 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ గా లక్ష్మణ్‌ని ఎస్సి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో మండల ఎస్సీ ప్రిపరేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లక్ష్మణ్ మాట్లాడుతూ నాపై బాధ్యతతో నాకు ఈ పదవి అప్పగించడం చాలా సంతోషంగా ఉందని నేను ఈ పదవికి పూర్తి బాధ్యత వహిస్తూ న్యాయం చేకూరుస్తానని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో ఎస్సీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి. రమేష్, జిల్లా నాయకులు జె. పర్వతాలు, జిల్లా ఎస్సీ ఫెడరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ జే. ఆశన్న, పట్టణ ఎస్సీ ఫెడరేషన్ కోశాధికారి రాములు, పట్టణ ఎస్సీ ఫెడరేషన్ యూత్ కన్వీనర్ ఠి. వంశీ దేవ్, ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు బి. చిన్న చంద్రయ్య, జే. రామస్వామి, జె. పెద్ద కురుమన్న, బి. చిన్న అయ్యన్న, జె. కృష్ణయ్య, సి. ఈశ్వరయ్య, జే. చిన్న నరసింహ, కృష్ణయ్య, జే. రంగస్వామి, జే. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఏకగ్రీవంగా ఎన్నికైన లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## రాజు నాయక్ తండాలో చలివేంద్రం ఏర్పాటు

**కోయిలకొండ, మార్చి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉమ్మడి కేశవాపూర్ గ్రామపంచాయతీలో గల రాజు నాయక్ తండ గ్రామ పంచాయతీ గేటు మీద ఆదివారం గ్రామ గిరిజన నేతలు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తి తీర్చేందుకు తాండ వాసులు చలివేంద్రం ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని పలువురు తండా గిరిజన నేతలను ప్రశంసిస్తున్నారు. వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచిదన్నారు. సమాజ సేవ చేయడానికి గిరిజనులు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. సొంత ఖర్చులతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని గిరిజన నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ నాయక్, ప్రకాష్ నాయక్, రాము నాయక్, తుల్జా నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న గిరిజన నేతలు

## పేట పట్టణం 3వార్డులో ఇఫ్తార్ విందు వేడుకలు

**నారాయణపేట టౌన్, మార్చి 30 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణం శాంతినగర్ మూడో వార్డు వీధిలో ఆ వార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య ఆధ్వర్యంలో ఆదివారం కాలనీలోని బిలాల్ మజీద్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు వేడుకల్లో మైనారిటీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆ వార్డు మాజీ కౌన్సిలర్ నారాయణమ్మ భీమయ్య గత 15 సంవత్సరాల నుండి ఇఫ్తార్ విందు వేడుకలతో పాటు మతాలకతీతంగా అన్ని పండుగల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాక అధికారంలో లేకున్నా ఆ వాడు అభివృద్ధి కోసం నిరంతరం స్థానిక మున్సిపల్ కమిషనర్ తో పాటు రాజకీయ నాయకులను సైతం కలిసి సమస్యలను వివరించి పరిష్కరించేందుకు కృషి చేయాలని వినతి పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో వాడు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని మాజీ కౌన్సిలర్ కాకర నారాయణమ్మ భీమయ్య తెలిపారు. ఈ ఇఫ్తార్ విందు వేడుకల్లో మైనారిటీ సోదరులు బహిర్, ఇస్తాన్, అలీమ్, ఎండి నజీర్, జఫర్, నజీర్, అమిరుద్దీన్ తోబాటు తదితరులు ఉన్నారు.



ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు

# ఇంటింటా ఉగాది వేడుకలు

- కనువిందు చేసిన మంగళతోరణాలు, షడ్రుచుల పచ్చడి
- తీపి వంటకాలతో తమ ఆరాధ్య దైవాలకు ప్రత్యేక నైవేద్యాలు
- తెలుగువారి నూతన సంవత్సరం

ఉగాది సందర్భంగా ఆలయాల్లో భక్తుల కిటకిట



కప్పెట గ్రామంలో ఎద్దులబండ్ల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం



ఉప్పునుంతల ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం



ఆలయంలో పూజల్లో పాల్గొన్న ప్రముఖులు

**భూత్పూర్, మార్చి 30, ప్రభాతవార్త :** తెలుగువారి నూతన సంవత్సరానికి ఆరంభం పలికే ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఇంటింటా ఉగాది వేడుకల్ని ఆడపడుచులు, మహిళలు, రైతులు, పిల్లలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుభకరమైన మామిడాకుల మంగళతోరణాలను గుమ్మాలకు కట్టి ఇంటింటా షడ్రుచుల ఉగాది పచ్చడిని ఇంటిల్లిపాది ఆస్వాదించారు. కొంగ్రొత్త ఆశయాలతో కొత్త తెలుగు సంవత్సరానికి(ఉగాదికి) స్వాగతం పలుకుతూ తీపి వంటకాలను ఆస్వాదిస్తూ తమ ఇష్టదైవాలకు నైవేద్యంగా సమర్పించారు. ముఖ్యంగా గ్రామదేవతలైన పోచమ్మ, వీరనాగమ్మ, మైసమ్మలకు ప్రత్యేక తీపి వంటకాలైన బొబ్బట్లు(భక్షాలు) సమర్పించి తమ భక్తిని చాటారు. కొత్త సంవత్సం ఉగాదిని పురస్కరించుకుని శైవ, వైష్ణవాలయాల్లో దేవదేవుళ్లయిన పరమేశ్వరుడు, శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, శ్రీఅంజనేయస్వాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాలలో తమ భవిష్యత్తు కోరి పంచాంగ శ్రవణం, రాశీఫలాలను వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములచే అడిగి తెల్సుకున్నారు. ఇక రైతులు తమకు జీవనోపాధిని కల్గించే కాడెద్దుల్ని పూజిస్తూ వాటికి ఇష్టమైన పంచభక్ష పరమాన్నాలను సమర్పించారు. కొన్ని గ్రామాల్లో ఎద్దులను సర్వాంగ సుందరంగా అలంకరించి దేవాలయాల చట్టు బండ్ల ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని కప్పెట, కరివెన, మద్దిగట్లలలో గోవింద బండ్లు, ఎద్దుల బండ్ల ప్రదర్శన నిర్వహించి ఊరంతా సందడి నెలకొల్పారు. కప్పెటలో నిర్వహించిన ఎద్దుల బండ్ల ప్రదర్శనలో నాయకులు మాసగౌడ్, కిట్టురెడ్డి, వడ్డె శ్రీనివాసులు ఇతర నాయకులు పాల్గొని తమ భక్తిప్రపత్తిని చాటారు. జీవితం తీపి, చేదుల కలయిక, కష్టసుఖాల అనుభవాలు ఉగాది రోజున చేసే షడ్రుచులు తెల్పుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**ఘనంగా ఉగాది**

**ఉప్పునుంతల, మార్చి 30 ప్రభాతవార్త :** మండలంలో ఉగాది పర్వదినాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల ప్రజలు వేకువజామున లేచి స్నానమాచరించి మామిడి తోరణాలతో ఇళ్లను అలంకరించారు. అనంతరం లక్ష్మీదేవికి దీపారాధన, గో పూజ, గో ప్రదక్షణ చేశారు. కుల వృత్తుల వారు తమ పనిముట్లకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళల్లో ఆలయాల్లో పూజారులు పంచాంగ శ్రావణం చేపట్టారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల శివాలయంలో, వెల్టూరు, పెనిమెళ్ళ, తాడూరు, మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం పురోహితులు చేపట్టారు. ఈ సంవత్సరం కాలం ఏవిధంగా ఉంది, పంచాంగ శ్రవణంలో పాల్గొన్న వారికి వారి జాతకాలను రాశుల ప్రకారంగా వివరించి రాశి ఫలాలు, రాజ పూజ్యం, అవమానాలు తదితర అంశాలపై పూజారులు పంచాంగం శ్రావణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**చెన్నకేశవ నగర్‌లో ఉగాది సంబరాలు**

**పాల్గొన్న మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్**

**మక్తల్ టౌన్, మార్చ్ 30 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపాలిటీపరిధిలో గల మూడో వార్డులోని స్థానిక చెన్నకేశవ నగర్‌లో ఉగాది పండుగ సందర్భంగా స్వామివారి పూజా కార్యక్రమంలో వివిధ రాజకీయ నాయకులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ పి. నర్సింగ్ గౌడ్, బండారి ఆనంద్, అశోక్ గౌడ్, బండారి కథలప్ప, బండారి బాలు, బండారి రవి, బ్యాగరి నరసింహ, బండారి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

**వైభవంగా ఉగాది పండుగ వేడుకలు**

**లింగాల, మార్చి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు రామాచార్యులు, సుదర్శన్, గ్రామస్తులకు ఉగాది పండుగ ప్రాముఖ్యత ఉగాది పచ్చడి ప్రాముఖ్యత గురించి పలు విషయాలు వివరించారు. ఈ విశ్వావసు నామ సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆ భగవంతుని కోరారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలు జరుపుకున్నారు.

**ఊరురా ఉగాది పర్వదిన వేడుకలు**

**బిజినేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:** ఉగాది పర్వదిన సంబరాలు ఊరురా అంబరాన్నంటాయి. విశ్వావసు నామ సంవత్సరం అందరికీ సంతోషాలను అందించాలని ఆకాంక్షించారు. ప్రజలంతా షడ్రుచుల పచ్చడి సేవిస్తూ పిండి వంటలు ఆరగించారు. పండగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున దేవాలయాలను సందర్శించారు. ప్రముఖులు, ప్రజలు కుటుంబ సమేతంగా ఆలయాలను దర్శించుకొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. పాలెం, వట్టెం, గంగారం సీతారామస్వామి ఆలయాల్లో స్వామి వారి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా స్వామివారిని నూతన వస్త్రాలతో అలంకరించి ఉత్సవారంభం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఉగాది ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో సాయంత్రం పూట ఉగాది పంచాంగం పూజారులు వినిపించారు. పూజారులు వినిపించే పంచాంగాన్ని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, సామాన్య ప్రజలు భక్తిశ్రద్ధలతో విన్నారు. విశ్వావసు నామ సంవత్సరం భాగంగా పంచాంగంలో తమ పేర్ల బలాబలాలను పూజారులను అడిగి తమ జాతక బలాలను బేరీజు వేసుకొని సంబరాల్లో మునిగితేలారు.



లింగాల శ్రీ కోదండరామలయంలో పంచాంగ శ్రవణం



లట్టుపల్లిలో ..



మంగనూరులో ఉగాది వేడుకలో పంచాంగ శ్రవణం

## కొత్త భావి కబ్జాలకి గురి కాకుండా కాపాడాలి

**పురాతన కట్టడాల పరిరక్షణ సమితి, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్**

**గద్వాల, మార్చి 30 ప్రభాతవార్త :** రాజుల కాలం నాటి చరిత్ర కలిగిన కొత్త బావిని భూ బకాసురుల ను 2డి నుండి కాపాడేందుకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని సినియర్ సిటిజన్ ఫోరం కన్వినర్ మోహన్ రావు, టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వినర్ శంకర ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా విలేకరుల తో మాట్లాడుతూ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా రాజుల కాలం నాటి సంస్థానాధీశులకు చెందిన కొత్త బావిని సంరక్షించాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. అన్య క్రాంతంనికి గురైన ఈ బావిని ప్రతి ఒక్కరు కాపాడాలి అన్నారు. కబ్జా దారుడు తమ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టితో పూర్చడం తప్పు అన్నారు. ఈ విషయంపై గత జనవరి నుండి అనేక కార్యక్రమాల రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కలెక్టర్ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా రాజకీయ నాయకులు అండ దండలతో పూడ్చడం నేరమన్నారు. చరిత్ర కలిగిన కట్టడాలను కూల్చి కబ్జా చేసుకుంటున్నా వారి పట్ల ప్రభుత్వం కఠినంగా స్పందించాలన్నారు. ప్రజా సంఘాల ప్రతినిధులు, అఖిల పక్ష నాయకుల ఉద్యమాల వత్తిడి మూలంగా కలెక్టర్ కొత్తబాయి పూడిక తీయాలని ఆదేశాలు జారీ చేశారు. అని తెలిపారు. ఒక్క పూట మట్టి తీసి ఆ పనిని మున్సిపల్ అధికారులు నిలిపివేయడానికి గల కారణమేమిటని వారి అధికారులను ప్రశ్నించారు. సంస్థానాదీషుల కాలంనాటి కట్టడాలను, బావులను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తక్షణమే రాజుల కాలం నాటి చరిత్రాత్మకమైన కట్టడాలను కబ్జాదారుల నుండి రక్షించాలని అన్నారు. లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారన్నారు. స్థానిక ఎమ్మెల్యే గద్వాల నియోజకవర్గంలో తమ కళ్ళ ముందు కొత్తభావినీ కబ్జా చేస్తున్న ప్రశ్నించకపోవడానికి గల కారణం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం కన్వినర్ మోహన్ రావు, తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకులు ప్రభాకర్ బిఆర్‌ఎస్వి రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్, బహుజన రాజ్యసమితి జిల్లా అధ్యక్షుడు వాల్మీకి, కృష్ణ, సామాజిక ఉద్యమకారులు నాగన్న తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కన్వినర్ మోహన్‌రావు

## గోడ పత్రిక విడుదల



ఉప్పునుంతల శివాలయంలో గోడ పత్రిక విడుదల

**ఉప్పునుంతల, మార్చి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఏప్రిల్ 6న జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉగాది పర్వదినం రోజు ఆదివారం శ్రీ కేదారేశ్వర ఆలయంలో గోడ పత్రికను విడుదల చేశారు. శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర, చెన్నకేశవ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీరామ నవమి సందర్భంగా కార్యక్రమాల వివరాలు ఏప్రిల్ 5న శనివారం సాయంత్రం 6గంటలకు ఎదుర్కోలు, 6 ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ సీతారామకళ్యాణం అనంతరం అన్న ప్రసాదవితరణ కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తేరు ఉత్సాహ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## పేటలో రంజాన్ సందర్భంగా భారీ బందోబస్తు

**నారాయణపేట టౌన్, మార్చి 30 ప్రభాతవార్త :** రంజాన్ పండుగ సందర్భంగా నారాయణపేట సిఐ శివ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు జిల్లా కేంద్రంలోనీ బువ్వమ్మ గుట్ట ఈద్గా, మజీద్‌ల వద్ద ముందస్తు పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నారాయణపేట సర్కిల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండ ముందస్తు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ డైవర్షన్, పార్కింగ్, ప్రధాన చౌరస్తాలో పికెట్స్, మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ శివ శంకర్ తెలిపారు.



ఈద్గాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న దృశ్యం

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

**పెబ్బేరు ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి**



**పెబ్బేరు, మార్చి 30 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో జమ మజీదు నందు రావుల చంద్రశేఖరరెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చి వారితో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. రంజాన్ ఉగాది పండుగలు హిందూ ముస్లిం సోదరులు సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. లోకకళ్యాణం కోసం ముస్లిం సోదరులు ముప్పై రోజులు ఉపవాస దీక్షలు చేస్తారని అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపి వారిని రావుల చంద్రశేఖరరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, మండల అధ్యక్షుడు వనం రాములు, కర్రేస్వామి, రాజశేఖర్, దిలీప్ రెడ్డి, ఎద్దుల సాయి, సోషల్ మీడియా కన్వినర్ వడ్డే రమేష్, బీచుపల్లి యాదవ్, మాజీ కౌన్సిలర్స్ వేణు, ఎల్లారెడ్డి, గోల్డ్ బాలస్వామి, సాయిరెడ్డి, మాధవ్ రెడ్డి, సంతోష్ ఏం.డి గౌస్, ముద్దుసార్, సందీప్ రెడ్డి, జూదం. వెంకటేష్, అమరేందర్, అఖిల్ చారి, వేణు, షేకిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సీఐ ఎస్సైలు



స్వామి వారి శేష వస్త్రం అందజేత

**మల్దకల్, మార్చి 30 ప్రభాతవార్త :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా గద్వాల సీఐ టంగుటూరి శ్రీను కుటుంబ సమేతంగా స్వామివారిని సందర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు స్వామి వారి శేష వస్త్రం అందజేశారు. అలాగే గట్టు ఎస్సై కుటుంబ సమేతంగా హాజరై స్వామివారిని సందర్శించుకుని పూజలు నిర్వహించారు.

## తాటికుంట బస్టాండ్‌లో చలివేంద్రం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి

**మల్దకల్, మార్చి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తాటికుంట బస్టాండ్ ఆవరణంలో జెసిబి భాస్కర్ నాయుడు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి ప్రారం భించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని దీని వలన ప్రజలు దాహార్తి తీర్చుకోవడానికి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, నాగరాజు, గిడ్డయ్య, బస్టాండ్ శీను తదితరులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ ఈసీ మెంబర్ శ్రీనివాస్ గౌడ్ కు ఘన సన్మానం



**పెబ్బేరు, మార్చి 30 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కోర్టు న్యాయవాదుల బార్ కౌన్సిల్ ఎన్నికల్లో బార్ కౌన్సిల్ ఈసీ మెంబెర్ గా ఎన్నికైన సందర్భంగా ఎస్ శ్రీనివాస్ గౌడ్ ని తోమాలపల్లి గ్రామ ప్రజలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. న్యాయవాదిగా భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవ చేస్తూ అందరి మన్నన్లు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, పందెం కృపాకర్ రెడ్డి, మన్యం, కే రాముడు నాయుడు, రంగన్న యాదవ్, చంటి, రమేష్ కుమార్, ఉమేష్ గౌడ్, ఆశోక్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే... ఈద్-ఉల్-ఫితర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** ముస్లిం సోదరులు నెల రోజుల పాటు అల్లా సన్నిధిలో చేసిన కఠోర ఉపవాస దీక్షలతో పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో సోమవారం ఈద్-ఉల్-ఫితర్ నిర్వహించుకోవాలని హైదరాబాద్ జామీయా నిజామియా అరబిక్ యూనివర్సిటీ ద్వారా ప్రకటన వెలువడింది. దీంతో సోమవారం



ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్ కోసం ఏర్పా ట్లు చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతి ఏడాది లాగే ఈద్‌ఉల్ ఫితర్ ప్రత్యేక నమాజ్ కోసం మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈద్గాలో పెండాల్స్ తో పాటు సౌండ్ సిస్టం పారిశుద్ధ్య పనులతో పాటు పెయింటింగ్ వంటి పనులను చేపట్టి ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరుల వసతల దృష్ట్యా ఉద్-ఉల్-ఫితర్ నమాజ్ వేళలు ఉంటాయన్నారు. ఎండ వేడిమి దృష్ట్యా సమయపాలన పాటించాలని ఆయన కోరారు.

## ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

**వెల్దండ, మార్చి 30 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శ్రీ విశ్వావసు తెలుగు సంవత్సర ఉగాది వేడుకలను ఆదివారం ఘనంగా ఎనిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ తమ ఇండ్లలో బక్షాలను పచ్చడి చేసి తమ ఇష్ట దైవతలకు నైవేద్యం సమర్పించి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. గ్రామాల్లోని దేవాలయాల్లో పురోహితులు పంచాగ శ్రావణం నిర్వహించారు.



పంచాగ శ్రావణం వింటున్న గ్రామస్తులు

వెల్దండ మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా డప్పు వాయిధ్యాలతో శ్రీ పాండురంగ నాయక దేవాలయానికి చేరుకొని దేవాలయంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు గావించారు. పంచాగ శ్రావణంలో పురోహితులు భాస్కర్‌శర్మ పాల్గొని రాశుల వారి ఫలాలు చెబుతుండటంతో ప్రజలు ఆసక్తిగా విన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు విజేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి, కాంట్రాక్టర్ శశిపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, క్యాసారపు వెంకటయ్య, పిల్లి దేవేందర్ ముదిరాజ్, పుల్లయ్య, రంగయ్యతో పాటు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## డీసీఎం-కారు ఢీ.. వ్యక్తికి గాయాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** డీసీఎం-కారు ఎదురెదురుగా ఢీకొన్న వ్యక్తికి గాయలైన సంఘటన నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో తెల్కపల్లి మండలం గౌతంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, అతని కుమారుడు టీఎస్ 15 ఈఎస్ 1627 నెంబర్ గల షిఫ్ట్ కారులో నాగర్‌కర్నూల్‌కు వెళ్తున్న క్రమంలో జిల్లా ఎస్పీ కార్యాలయం సమీపంలో టీఎస్ 31 టీఏ 7101



ప్రమాదంలో గాయపడిన యాదిరెడ్డి

నెంబర్ గల డీసీఎం వెనక భాగాన షిఫ్ట్ కార్ ఢీకొంది. ఒక్కసారిగా కారులోని బెలూన్స్ ఓపెన్ కావడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అనంతరం స్థానికుల సహకారంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటన విషయంపై ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

## పండుగలను సోదర భావంతో నిర్వహించుకోవాలి

**కోయిలకొండ, మార్చి 30 ప్రభాతవార్త :** పండుగలను సోదర భావంతో నిర్వహించుకోవాలని నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కోయల్ కొండలో గల పెద్ద మసీదులో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డితోపాటు పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులంతా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. రవీందర్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే, శివ కుమార్ రెడ్డి

అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నేతలు పిట్ల శేఖర్, ఎం రామస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు గౌస్, మాజీ ఎంపిటిసి బండి యాదవ్ కుమార్, వేముల జగన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వేముల విక్రం తేజ్ గౌడ్, బండి రాజు, మనోజ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు రంజాన్ తోఫా

**పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్**

**పెబ్బేరు, మార్చి 30 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలోని 4వ వార్డు లో ఆదివారం పవిత్ర మైన రంజాన్ పండుగ సందర్భంగా పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరిమ ణులకు రంజాన్ పండుగ తోఫా అందజేశారు. ఆఫ్రోజ్ మాట్లాడు తూ పేద ప్రజల అభ్యున్నతి కృషి చేస్తామన్నారు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమాన్ని కృషి చేస్తామని తెలిపారు, రంజాన్ మాసం ప్రారంభమైనప్పటినుండి పెబ్బేరు పట్టణంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు 100కు



పేద ముస్లిం లకు రంజాన్ తోఫా
అందించిన ఎంఐఎం మండల అధ్యక్షుడు

పైగా కిట్లను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎంఐ ఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డిఆఫ్రోజ్,ఉపఅధ్యక్షుడు జాకీర్,ఎస్సి సెల్‌అధ్యక్షుడు జయరాజ్, జనరల్ సెక్రెటరీ అమెర్, ఇర్ఫాన్, ఫారూఖ్, ముజ్జు, ముజాహిద్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ల్యాప్ టాప్ అందజేసిన ఎమ్మెల్యే

**చిన్న చింతకుంట, మార్చి 30 ప్రభాతవార్త :** చిన్న చింతకుంట, కౌకుంట్ల మండలాలలో నెల్లికొండి, ముచ్చింతల గ్రామాలకు చెందిన మౌనిక, నరసింహారెడ్డి అనే విద్యార్థులకు హైదరాబాదులోని ప్రవేట్ కాలేజీల్లో బీటెక్ చదువుతున్న విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం ల్యాప్ టాప్ అవసరం ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డిని కోరడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి విద్యార్థులకు ఆదివారం ల్యాప్ టాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మీ



విద్యార్థినికి ల్యాప్‌టాప్ అంజేస్తున్న జిఎంఆర్

తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, కృష్ణ కుమార్ రెడ్డి, మురళి, పాల్గొన్నారు.

## రంజాన్ పండగను ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలి: కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసం ముగిసిన శుభవేళ ముస్లిం సోదరులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈద్-ఉల్- ఫితర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన రంజాన్ పండగ (ఈద్-ఉల్-ఫీతర్)ను జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం రంజాన్ పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రంజాన్ పండగ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రమైన మాసంగా పరిగణిస్తారని, రంజాన్ మాస పవిత్రతతో ప్రతి వ్యక్తి మానసిక పరివర్తన చెంది ప్రేమమూర్తిగా మార్పు చెందుతారని, ఈ మాసంలో ఆధ్యాత్మిక ఆరాధనతో అనుబంధం మరింత బలపడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు సర్వ మానవాళి సమానత్వాన్ని చాటుతూ, దాతృత్వాన్ని అలవర్చే రంజాన్



నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

పండుగ వేళ ఇస్లాంను గౌరవించే ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలని అన్నారు. రంజాన్ పండగ పర్వదినోత్సవాన్ని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి నెలవంక కనిపించిన వెంటనే పండగను జరుపుకొంటారన్నారు. కఠిన నియమాలతో కూడిన నెల రోజులపాటు ఉపవాసంతో ఉండే ఉపవాస దీక్ష యొక్క మహత్యాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు, ముస్లిం సోదరులకు కలెక్టర్ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ కురుమతి స్వామి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**

**చిన్న చింతకుంట, మార్చి 30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని వేడుకున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం విశ్వవసు నామ ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ కురుమూర్తి దేవస్థానం ఆధ్వర్యంలో వేద పండితులు పంచాంగ శ్రవణం కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు పాల్గొన్నారు.వేద పండితులచే పంచాంగ శ్రవణాన్ని విన్నారు. తెలుగు నూతన సంవత్సరంలో రాశుల వారిగా జాతక ఫలాలను వేద పండితులు వివరించారు.అంతకుముందు కొండ దిగువన దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి,



పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు

ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డిలు స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్, ముక్కెర వంశీయులు రాజా రాంభూపాల్‌లకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వానికి కురుమన్న స్వామి దీవెనలు ఉండాలని కోరారు.ఉగాది పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో.. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో చత్రపతి శివాజీ తనయుడు శంభాజీ జీవిత చరిత్ర గల చావా చిత్రాన్ని ప్రదర్శించారు.మండలంలోని ఆయా గ్రామాలలో ప్రధాన ఆలయాలలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## అణగారిన వర్గాల స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే

**వాకిటి లలిత శ్రీహరి ముదిరాజ్.. పూలే విగ్రహావిష్కరణకు వాకిటి దంపతులకు ఆహ్వానం**

**బిజినేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :**మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి ఎంతో గొప్పదని, ఆ మహనీయుడు అందిం చిన స్ఫూర్తితోనే బల హీన వర్గాల వారు రాజకీయ, ఆర్థిక తదితర రంగాల్లో ఎంతో ముందుకు వెళ్తున్నారనీ మక్తల్ మాజీ సర్పంచ్ వాకిటి లలితశ్రీహరి ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే విగ్రహా ఆవిష్కరణకు ఆదివారం వాకిటి దంపతులను సన్మానించి ఆహ్వానం పలికారు. వాకిటి లలిత శ్రీహరి మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సొంతంగా పాఠశాలలను



వాకిటి లలిత శ్రీహరి దంపతులను సన్మానించి ఆహ్వానిస్తున్న కమిటి సభ్యులు

నిర్వహించి, ఉచితంగా విద్యను అందించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలే విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులకు సమయం ఇచ్చిన సీఎంతో పాటు ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొనేందుకు హైదారాబాద్‌కు వెళ్ళడంతో వాకిటి లలిత శ్రీహరి దంపతులకు విగ్రహ ఆవిష్కరణ కమిటి నాయకులు పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ళ బాల్ రాజు గౌడ్, దళిత బహుజన రాష్ట్ర నాయకుడు మంగి విజయ్, రాజేందర్ గౌడ్ ఆహ్వానం పలికారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని ఏప్రిల్ 9న నూతనంగా ఏర్పాటు చేసిన పూలే విగ్రహ ఆవిష్కరణకు హాజరవుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు సత్యశీల సాగర్, ఇదురంబాగా శ్రీనివాసులు, భగవంత్ గౌడ్, శంకర్ గౌడ్, శివ, శ్రీనివాసులు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

### ఆలయం వద్ద బోరు ప్రారంభం



బోరును ప్రారంభించిన దృశ్యం

**మక్తల్, మార్చి 30 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని గుర్లపల్లి ఆంజనేయస్వామి ఆలయం వద్ద కాంగ్రెస్ యువ నాయకుడు కొత్తమాసె సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరును ఆదివారం ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయం వద్ద తన సొంత ఖర్చుతో నూతనంగా బోరును వేయించి ఆదివారం మోటారును అమర్చి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు శేఖర్ రెడ్డి, లింగారెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పాలెం వెంకన్న స్వామికి ముడుపు అందజేత



**బిజినేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :** పాలెం శ్రీ అలర్మేల్ మంగా సమేత వేంకటేశ్వర స్వామి వారికి ఉగాది పర్వదినం సందర్భంగా బంగారు మంగళసూత్రం వెండి పాత్ర ముడుపు అందించారు. వడ్ల అనంతచారి జ్ఞాపకార్థం భార్య వడ్ల శ్రీదేవి, కుమారులు వి. హేమాద్రి శ్రీకర్ వి. వేదాద్రి శ్రీపాద ముడుపుగా బంగారు మంగళసూత్రం, వెండి పాత్ర వుద్ధరిని, మెట్టెలు, అర్చకులు కొరవి జయంత్, ఆలయ ఉద్యోగి శ్రీరామ్ బాబయ్యలకు ఆలయంలో అందచేశారు. వాటి విలువ రూ. 68,000 వేలు ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు జయంత్ కుమార్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

### శిశుమందిర్ పాఠశాలలో

## ఘనంగా ఉగాది వేడుకలు

**కల్వకుర్తి, మార్చి 30 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ నేతల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఉగాది పండుగ విశిష్టత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు నరసింహ, శేఖర్ రెడ్డి,రవి గౌడ్, నరేష్ చారి, శ్రీనివాసులు, ఆర్ఎస్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి ప్రదక్షిణముతో కోరికల సాకారం

**గద్వాల, మార్చి 30 ప్రభాతవార్త :** కోరిన కోరికలు తీర్చే శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయ ప్రదక్షణలతో కోరికలు సాకారం అవుతాయని చైర్మన్ ప్రహల్లాద్‌రావు అన్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆదిమధ్యాంతరహితుడు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర నూతన పర్వదిన సందర్భంగా ఆదివారం దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు దేవాలయంలో 108 సార్లు ప్రదక్షణ నిర్వహించి స్వామివారికి మొక్కు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల తిరుపతి అయిన మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి కోరిన కోరికలు తీర్చే ఆపద్బాంధవుడు అని అన్నారు. ఆ పరమాత్ముని ఆశీస్సులు పొందాలంటే స్వామివారి ప్రదక్షిణలు నిర్వహించి అర్చనలు నిర్వహించాలన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**కల్వకుర్తి, మార్చి 30 ప్రభాతవార్త:**ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్పై పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున కొత్త బైపాస్‌లోని కుర్మిద్ద రోడ్డు వద్ద రెండు మినీ టిప్పర్లలో వంగూరు మండలం మిట్టసదగోడు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో 2 టిప్పర్లను స్టేషన్‌కు తరలించి టిప్పర్ డ్రైవర్లు, టిప్పర్ యజమానులు ఊరుకొండ మండలం జకినాలపల్లి గ్రామానికి చెందిన సురేష్, తలకొండపల్లి మండలానికి చెందిన సుదర్శన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్పై పేర్కొన్నారు. అనుమ తులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవన్నారు.

## లింగం మాసంద్ మఠం ప్రథమ వార్షికోత్సవం



**వెల్దండ,మార్చి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బతండలో ఆదివారం గ్రామ ఆరాధ్యదైవం లింగామసంద్ మఠం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం తుల్జా భవాని సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుపుల బ్రదర్స్ నిర్వహించడరు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు . కార్యక్రమంలో జరుప్ల నానక్ రాం, ఫకీర నాయక్, ఉమాపతి, అమర్ సింగ్ ,శంకర్, సిఐ హనుమంతు, రాజారామ్, డా. శివరాం, డాక్టర్ చందు గ్రామ పెద్దలు తుల్జా నాయక్, శీను, దేశ్య, పవన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉగాది పర్వదినన

## ట్రాక్టర్ రివర్స్ పోటీలు



విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి 30 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద గ్రామంలో ఆదివారం ఉగాది పర్వదిన సందర్భంగా నిర్వహకులు శివకుమార్, శ్రీకాంత్, శివకృష్ణల ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులకు ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామానికి చెందిన కొప్పు గణేష్ 100 మీటర్ల రివర్స్ ఒక్క నిమిషం 14 సెకండ్‌లో లక్ష్యాన్ని చేరుకొని విజేతగా నిలిచారు. విజేతగా నిలిచిన కొప్పు గణేష్‌కు రూ.5వేలు నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాలలో పండుగ సందర్భంగా ఇలాంటి పోటీలు నిర్వహించడం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు యువకులు పాల్గొన్నారు.

## మహాదేవ్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం



**బిజినేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :** మహాదేవ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహాదేవునిపేటలో ఉగాది పర్వదినం సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంత యువత దురలవాట్లకు దూరంగా ఉండి గ్రామాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని పలువురు కోరారు. దేశానికి యువత వెన్నెముక అని స్వామి వివేకానంద మాటలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. వేసవిలో చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను యువకులు కోరారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రూప్-1లో 45వ ర్యాంకు సాధించిన కల్వకుర్తి యువతీ.

**కల్వకుర్తి, మార్చి 30 ప్రభాతవార్త:** కల్వకుర్తి ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రాజ్యలత రమణల కుమార్తె సాహితీ గ్రూప్-1లో 45వ ర్యాంక్ సాధించింది. మెడిసిన్ పూర్తి చేసిన సాహితి ఐఏఎస్ సాధించడమే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. మొదటి ప్రయత్నంలోనే గ్రూప్-1 సాధించిన సాహితీని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సాహితీ మాట్లాడుతూ ఐఏఎస్ సాధించడమే తన లక్ష్యమన్నారు.



## మల్దకల్ లో పంచాంగ శ్రవణం

**మల్దకల్, మార్చి 30 ప్రభాతవార్త :** మల్దకల్ మండల కేంద్రంలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకుని దశమి కట్ట దగ్గర కొత్త సంవత్సరంలో ఫలితాలను జోషి రమేష్ చారి పంచాంగ శ్రవణం గ్రామస్తులకు వివరించారు. పంచాంగ శ్రవణమునకు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ఈ ఉగాది సంవత్సరం సందర్భంగా వివిధ రాశుల వారి రాశి ఫలాలు ఎలా ఉన్నాయో గ్రామ ప్రజలందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,బాబురావు, చంద్రశేఖరరావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



